ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది 08.09.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వ్యవసాయ రంగంలో రాష్ట్రం రానున్న రోజులలో అగ్రస్థానంలో నిలుస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు.

2. రాష్ట్రంలో రైతులకు అవసరమైన ఎరువులను యుద్ధ ప్రాతిపదికన సరఫరా చేయాలని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

3. హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలను తీర్చేందుకు రూపొందించిన గోదావరి తాగునీటి పథకం రెండు , మూడో దశ పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సాయంత్రం గండిపేట వద్ద శంకుస్థాపన చేయనున్నారు.

4. రేపు ఉప రాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా ఈరోజు ఢిల్లీలో పాత పార్లమెంట్ భవనంలో మాక్ ఓటింగ్ నిర్వహించనున్నారు.

**TUMMALA NAGESWARA RAO**

రాబోయే రోజుల్లో రాష్ట్రం వ్యవసాయ రంగంలో అగ్రస్థానం నిలుస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఈరోజు ఆయన ఖమ్మం జిల్లాలో పామాయిల్ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ ... ముఖ్యంగా పామాయిల్ విస్తరణతో తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవనుందన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలు పామాయిల్ తోటలకు అనుకూలంగా ఉన్నాయన్నారు. ఈ ఏడాదిలో కనీసం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ ను విస్తరించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు. వ్యవసాయ పనిముట్లు, ఎరువులపై పన్ను తగ్గించాలని కేంద్రాన్ని

కోరామని,  ఈ నేపథ్యం లోనే   18 శాతంగా ఉన్న పన్ను    5 శాతానికి తగ్గిందని తుమ్మల నాగేశ్వరావు వివరించారు.

PTC   KMM

**PONNAM ON UREA PRESS MEET**

రాష్ట్రంలో రైతులకు అవసరమైన ఎరువులను యుద్ధ ప్రాతిపదికన సరఫరా చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఆయన హైదరాబాద్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎరువుల సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వం పట్ల  , రైతుల పట్ల వివక్ష చూపుతోందని ఆరోపించారు. విత్తనాలు, విద్యుత్ తదితర వాటికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని , ఎరువుల తయారీ, సరఫరా పూర్తిగా కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉంటుందని      ,  రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో నాలుగు నెలలు ఉత్పత్తి ఆపివేసి తెలంగాణ రైతాంగాన్ని కావాలని ఇబ్బంది పెట్టారని పొన్నం   ఆరోపించారు . యూరియా సరఫరా చేయమని ఎన్ని సార్లు కేంద్రానికి లేఖలు ద్వారా విజ్ఞప్తి చేసినా పట్టించుకోవటం లేదని  , కేంద్ర నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని పొన్నం ప్రభాకర్ చెప్పారు.

SDP

**బ్యాంకర్లు:**

రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలని , ఆస్తుల తాకట్టు కోసం రైతులను ఒత్తిడి చేయవద్దనీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బ్యాంకర్లను కోరారు. బ్యాంకులు మానవీయ కోణంలో పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా భావిస్తోందనీ చెప్పారు. హైదరాబాద్ లో ఈ ఉదయం రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్లకు  ,  స్వయం ఉపాధి పథకాలకు  ,  వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలివ్వాలని కోరారు.

-----MSL

**GST REFORMS RESOLUTION:**

ప్రభుత్వం గత వారం ప్రకటించిన తదుపరి తరం జీఎస్టి సవరణలు ప్రజల్లో గణనీయమైన మార్పులు తీసుకురానున్నాయని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జీఎస్టీ సంస్కరణలు రైతుల నుంచి పారిశ్రామికవేత్తల దాకా అందరికీ లాభదాయకమని ఆసిఫాబాద్ జిల్లా వన్ నేషన్ వన్ ఎలక్షన్ చైర్మన్ నాగేశ్వరరావు చెప్పారు. ఈరోజు ఆయన ఆసిఫాబాద్ లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.... జీఎస్టీపై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు కొత్త చరిత్ర సృష్టించారని కొనియాడారు.

పిటిసి, ఆసిఫాబాద్

**REVANTH REDDY GNDIPETA SANKUSTHAPANA**

హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలను తీర్చేందుకు రూపొందించిన గోదావరి తాగునీటి పథకం రెండు, మూడో దశ పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సాయంత్రం గండిపేట వద్ద శంకుస్థాపన చేయనున్నారు. 7 వేల 360 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలను ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలకు తరలిస్తారు. మల్లన సాగర్ నుంచి తీసుకు వచ్చే 20 టీఎంసీలలో 17.50 టీఎంసీలను తాగునీటి కోసం ఉపయోగించనుండగా మిగతా నీటిని మూసీ పునరుజ్జీవానికి వినియోగిస్తారు.

DESK

**UREA:**

రాష్ట్రంలో యూరియా పంపిణీ కోసం మరికొన్ని కేంద్రాలను వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో పలు ప్రాంతాలలో యూరియా కోసం నెలకొన్న రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనంగా రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వ్యవసాయ సంచాలకులు B గోపీ ప్రకటించారు. యూరియా పక్కదారి పట్టకుండా , రాష్ట్ర

వ్యాప్తంగా ఐదు వందల రైతు వేదికల ద్వారా పకడ్బందీగా పంపిణి చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

-----MSL

**<u>రాజన్న సిరిసిల్ల</u>**

రాష్ట్రంలో ప్రస్తుతం వర్షాలు ఎక్కువగా కురుస్తున్న తరుణంలో పత్తి రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల మండల వ్యవసాయ అధికారి సందీప్ చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

**బైట్ ... సందీప్, వ్యవసాధికారి**

పిటిసి, సిరిసిల్ల

**బ్రేక్**

**JAILLA SAKHS DUTY MEET**

రేపటి నుంచి 3 రోజుల పాటు 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీమీట్- 2025 హైదరాబాద్ లో జరగనుంది. నగరంలోని రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలోజరిగే ఈ డ్యూటీ మీట్ లో దేశ వ్యాప్తంగా 21 రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ , పుదుచ్చేరి, చండీగఢ్‌లలోని జైళ్ల శాఖకు చెందిన సుమారు 1,300 మంది ఉద్యోగులు పాల్గొననున్నారు. వీరిలో 184 మంది మహిళలు ఉన్నారు. వీరంతా 36 ఈవెంట్లలో తమ ప్రతిభను ప్రదర్శించబోతున్నారు. జైళ్లశాఖకు సంబంధించిన ఈ ప్రతిష్ఠాత్మక పోటీలకు తెలంగాణ వేదిక కావడం ఇది రెండోసారి.

DESK

**MOCK POLLING:**

రేపు ఉప రాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా ఈ మధ్యాహ్నం రెండున్నర  గంటలకు ఢిల్లీలోని పాత పార్లమెంట్ భవనంలోని సెంట్రల్ హాల్లో మాక్ ఓటింగ్ నిర్వహించనున్నారు. ఈ మధ్యాహ్నం ఇండియా కూటమి పక్షాల ఎంపీలు.. సాయంత్రం ఎన్డీయే కూటమి పక్షాల ఎంపీలు మాక్ ఓటింగ్ లో పాల్గొంటారు.

NSD

**WGL PM KISAN SAMMAN NIDHI**

పీఎం కిసాన్ సమాన్ నిధి ద్వారా ప్రతి ఏటా రైతుల పెట్టుబడులకు కావలసిన ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని హన్మకొండ జిల్లా గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు పృధ్వీరాజ్ గౌడ్  చెప్పారు.  ప్రధానమంత్రి  నరేంద్రమోదీ  11 ఏళ్ల  పాలనలో రైతులకు మేలు చేసే అనేక పథకాలు అందుతున్నాయని ఆకాశవాణికి తెలిపారు.

సౌండ్ బైట్.. పృధ్వీ రాజ్ గౌడ్ (రైతు)

పిటిసి, వరంగల్

**KALOJI AWARD**

ప్రముఖ కవయిత్రి, కాలమిస్టు నెల్లుట్ల రమాదేవి  ఈ ఏడాది కాళోజీ సాహితీ పురస్కారానికి ఎంపికయ్యారు.  తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల కమిటీ రమాదేవి పేరును ఎంపిక చేసింది. దీనికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కాళోజీ జయంతిని పురస్కరించుకొని  రేపు  తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమంలో ఆమెకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు.

DESK

**వాతావరణం:**

జీహెచ్ఎంసీ పరిధిలో ఈరోజు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం లేదా చినుకులు పడే అవకాశం ఉంది. వర్షం కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉదయం , రాత్రి వేళల్లో పొగమంచు పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది.

డెస్క్

**TEMPLES DEVELOPMENT**

రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలలో మౌలిక వసతుల కల్పన , అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం 2 వేల 200 కోట్ల రూపాయలు కేటాయించింది. అలంపూర్ నుంచి బాసర వరకు ఉన్న 10 ప్రముఖ ఆలయాల్లో భవిష్యత్ అవసరాలు దృష్టిలో పెట్టుకొని పనుల ప్రణాళికలు రూపొందించింది. అదే విధంగా 779.74 కోట్ల సీజీఎఫ్ నిధులతో మరో 1 వెయ్యి 979 ఆలయాల్లో సౌకర్యాల కల్పించనున్నారు. 10 ప్రధాన ఆలయాల్లో ఈ అభివృద్ధి పనులను 4 దశల్లో చేపట్టనున్నారు.

DESK

**KRISHNA FLOOD WATER**

కృష్ణా నదిలో వరద ఉధృతి పెరగడంతో నాగార్జునసాగర్ , శ్రీశైలం ప్రాజెక్టులల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి లక్షా 60 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంతో నీటి మట్టం 588.8 అడుగులకు చేరింది.

PTC NLG